TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 130 బుధవారం 01-01-2025 పేజీలు :05 వేల : 05/-


# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు



**హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 31 :** రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను నియమించింది.సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ( టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీస్ లకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది. గత సంక్రాంతికి 4484 ప్రత్యేక బస్సులను ప్లాన్ చేయగా.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 5246 బస్సులను సంస్థ నడిపింది. గత సంక్రాంతి అనుభవం దృష్ట్యా ఈసారి 6432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9వ తేది నుంచి 15 వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి.హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను నియమించింది.హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ప్రధానంగా అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమండ్రి, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి. అలాగే, తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగుపయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది.ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేస్తుంది.సంక్రాంతి ఆపరేషన్స్ టీజీఎస్ఆర్టీసీకి ఎంతో కీలకమని, ఆ మేరకు పూర్తిగా సన్నద్ధం కావాలని క్షేత్రస్థాయి అధికారులకు ఇప్పటికే టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సూచించింది. హైదరాబాద్ లోని రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పందల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది.రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపింది. తమ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని వివరించింది.ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకర ప్రయాణం చేయొద్దని ప్రజలకు సూచించింది. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వారు టీజీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరింది.ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను www.tgsrtcbus.in వెబ్ సైట్ లో చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని సూచించింది.

# ఉరివేసుకొని డిప్లొమా విద్యార్థి ఆత్మహత్య

**కరీంనగర్ (మన వెలుగు) డిసెంబర్ 31 :** సైబర్ నేరాలకు ఓ విద్యార్థి బలయ్యాడు. బంగారు భవిష్యత్ ఉన్న యువకుడు సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయి తనువు చాలించాడు. తల్లిదండ్రులకు తెలిస్తే.. ఏమంటారనే భయంతో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఎదిగిన కొడుకు.. కళ్ల ముందే చనిపోవడంతో పేరెంట్స్ తట్టుకోవడం లేదు. కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు.కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి సృజన్ ఉమా దంపతుల పెద్ద కుమారుడు రిషి వర్ధన్ డిప్లొమా పూర్తి చేశాడు. పై చదువులో కోసం ప్రిపేర్ అవుతున్నాడు. చదువులో మంచి ప్రతిభను చాటుతున్నాడు. ఇటీవల ఈ విద్యార్థికి టెలిగ్రామ్‌లో వచ్చిన మెసేజ్‌ను ఓపెన్ చేశాడు. మా కంపెనీలో పెట్టుబడి పెడితే లాభాలు డబుల్ వస్తాయని ఆశ చూపారు. మొదటగా 5000, 6000, 25000, 65000 వరకు పెట్టాడు. తరువాత 1,50,000 ప్రాఫిట్ చూపించారు. మరిన్ని డబ్బులు పెడితే.. మరిన్ని డబ్బులు వస్తాయని మాయ మాటలు చెప్పారు. ఇది నమ్మి మరింత పెట్టుబడి పెట్టాడు. మోసగాళ్లు రూ.2.50 వేలు కడితే మీ డబ్బులు రిఫండ్ చేసుకోవచ్చని చెప్పారు. అయితే కొద్ది నిమిషాల్లో అకౌంట్లో అప్పటికే డబ్బులు పూర్తిగా అయిపోయాయి. ప్రాఫిట్ డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి ఆప్షన్ ఇవ్వలేదు చాలా సార్లు ప్రయత్నం చేశాడు. ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో మోసపోయానని గుర్తించారు. ట్రాన్స్ఫర్ చేసిన డబ్బులు మొత్తం లాగేసుకున్నారు.అయన అకౌంట్ నిల్‌గా మారిపోయింది. గమనించిన రిషివర్ధన్ తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక మానసికంగా ఇబ్బంది పడ్డారు. డబ్బుల పోయిన విషయం గురించి బాగా ఆలోచించాడు. అయితే ఆత్మహత్య కు ముందు.. ఓ సుసైడ్ నోట్ రాశాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్కూల్ నుండి వచ్చిన తమ్ముడు కిటికీలో నుండి చూడడంతో అన్న ఉరివేసుకున్నాడని కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు పగలగొట్టి హాస్పటల్‌కు తరలించే లోపే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. కన్నా కొడుకు విగత జీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అమ్మ నాన్న నేను మోసపోయాను నా చావుకు ఎవరు కారణం కాదని సూసైడ్ నోట్లో రాసి చనిపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు రోదనలు మిన్నంటాయి. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వీణవంక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి మెసేజ్‌లు నమ్మవద్దని పోలీసులు సూచిస్తున్నారు.





# మీ రాజకీయాల కోసం చిత్ర పరిశ్రమను వాడుకోవద్దు

**హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 31 :** కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు.సంధ్య థియేటర్ తొక్కిలాస ఘటన సినిమా ఇండస్ట్రీతోపాటు.. రాజకీయాలను సైతం కుదిపేస్తోంది.. అల్లు అర్జున్ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి.. ఈ తరుణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కావాలనే అల్లు అర్జున్ ను అరెస్టు చేశారని.. కక్షపూరితంగా వ్యవహరించారంటూ విమర్శలు చేస్తున్నారు.. ఇటీవల సినీ ఇండస్ట్రీలోని ప్రొడ్యుసర్లు, డైరెక్టర్లు, పలువురు నటులు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన విషయం తెలిసిందే.. ఈ భేటీపై కూడా స్పందించిన కేటీఆర్ పలు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరం అంటూ చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు.ఈమేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు.సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదని.. ఇది అందరికీ తెల్సిందేనంటూ దిల్ రాజు పేర్కొన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల తెలుగు చిత్ర పరిశ్రమ చాలా సంతృప్తిగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పయనంలో తెలుగు చిత్ర పరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామజిక సంక్షేమానికి, తమ బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డి కాంక్షించారన్నారు.



**గచ్చిబౌలి (మన వెలుగు) డిసెంబర్ 31:** గచ్చిబౌలిలోని ఓ పబ్‌లో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో మొత్తం 25 మందిని తనిఖీ చేయగా వారిలో.. 8 మందికి డ్రగ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధి మాదాపూర్‌లో ఆదివారం రాత్రి క్వాక్ పబ్‌లో టీన్యాబ్, ఎస్‌వోటీ, గచ్చిబౌలి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. %ు+ూచీదీ% ఆధ్వర్యలో 22 మందితో కూడిన ప్రత్యేక బృందం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్, ఎలక్ట్రానిక్ అండ్ ఫిజికల్ నిఘా, అలాగే డ్రగ్స్ వినియోగించే వ్యక్తులను గుర్తించడానికి శిక్షణ పొందిన స్పాటర్‌లతో ఈ ఆపరేషన్ ప్లాన్ చేసినట్లు %ు+ూచీదీ% డైరెక్టర్ సందీప్ శాండిల్య చెప్పారు.కొండాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్వాక్ పబ్‌లో ఆదివారం రాత్రి బెన్ భూమర్ భ్లూమ్ లైవ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు వచ్చిన వారిలో 25 మంది నుంచి పోలీసులు డ్రగ్స్ నిర్ధారణ నమూనాలు సేకరించారు. వారిలో మూత్ర శాంపిల్స్‌లో నలుగురికి, సేలైవా శాంపిల్స్‌లో మరో నలుగురికి మొత్తం 8 మందికి ఈ తనిఖీల్లో పాజిటివ్ నిర్ధారణ అయిందని పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్ అధునాతన డ్రగ్ డిటెక్షన్ కిట్‌లను పోలీసులు వినియోగించారు. మూత్రం, లాలాజల పరీక్ష కిట్‌ల ద్వారా త్వరిత గతిన ఫలితాలు రాబట్టారు. పాజిటివ్ వచ్చిన 8 మందిలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే డ్రగ్స్ నిర్ధారణ అయినప్పటికీ ఈ పబ్‌లో పోలీసులకు ఎలాంటి డ్రగ్స్ లభ్యం కాలేదు. నిందితులపై ఎన్‌డీపీఎస్ 27 సెక్షన్ కింద కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేసినట్లు సందీప్ శాండిల్య తెలిపారు.

# చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం

మద్యం షాపుల్లో గీత కులాలకు 10 శాతం షాపులు కేటాయించాలని, ఇందుకు సంబంధించి వారం రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 3,396 మద్యం షాపులు ఉండగా ఇందులో 10 శాతం అంటే 340 షాపులు గీత కులాలకు ఇవ్వనున్నారు.గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, గామల్ల, కలాలీ, శ్రీసాయన, శెగిడి, గౌండ్ల, బలిజ, యాత, సోంది వంటి కులాలకు 10 శాతం రిజర్వేషన్ కింద షాపులు కేటాయిస్తారు. షాపులను అక్కడ ఉన్న ఆయా కులాల సంఖ్య ఆధారంగా వారికి కేటాయిస్తారు. ఇందుకోసం ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఒక్కొక్కరు ఎన్ని షాపుల కోసం అయినా ఫీజు చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక వ్యక్తికి ఒకటే షాపు కేటాయిస్తారు. ఈ షాపుల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 30 వరకు ఉంటుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన అధికారులు%ొ% ఆ వివరాలను సీఎం ముందు ఉంచారు. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నోటిఫికేష్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మద్యం రిటైల్ షాపులకు ఇచ్చే మార్జిన్‌ను కూడా పెంచుతూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు మద్యం షాపులకు 10.5 శాతం మార్జిన్ ఇస్తున్నారు. దీని వల్ల తాము నష్టపోతున్నామని, మార్జిన్ పెంచాలని యజమానులు కోరుతున్నారు. ఈ విషయంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించిన ప్రభుత్వం మార్జిన్‌ను తెలంగాణలో ఇచ్చినట్లు ఇక్కడ కూడా 14 శాతం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు రూ. 99కి మద్యం అందుబాటులోకి తేవడం, 21 శాతం అమ్మకాలు వీటిపైనే సాగుతున్నాయని.. దీని వల్ల అనుకున్న స్థాయిలో ఆదాయం రావడం లేదని అధికారులు వివరించారు. రాష్ట్రంలో 72 శాతం అమ్మకాలు జరిగే 20 మద్యం బ్రాండ్ల రేట్లను తెలంగాణతో పోల్చినప్పుడు ఒక్క బ్రాండ్ తప్ప 19 బ్రాండ్ల మద్యం ఎపిలోనే తక్కువ రేటు ఉందని అధికారులు వివరించారు.ప్రతి సంవత్సరం మద్యం అమ్మకాలు పెరుగుతాయని.. అయితే తక్కువ రేట్లకే మద్యం అమ్మకం వల్ల ప్రభుత్వానికి ఆశించిన స్థాయి ఆదాయం లభించడం లేదని అధికారులు తెలిపారు. అయినా సరే తక్కువ రేటుకే మద్యం అన్ని చోట్లా అందుబాటులో ఉండేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్రంలో బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా ఉండాలని సీఎం సూచించారు. మద్యం తయారీ, సరఫరా, సేల్స్‌ను టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించి.. నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. హెూలోగ్రామ్ ద్వారా ఎక్కడ తయారైన మద్యాన్ని ఎక్కడ అమ్ముతున్నారు అనేది కూడా తెలుసుకోవాలని.. స్టాక్ వివరాలను తెలుసుకుని తప్పు జరిగితే చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఆదాయం కోల్పోయినా పర్వాలేదని ప్రజలకు మంచి జరగాలి అని ఈ మద్యం విధానం తీసుకువచ్చామని..దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇతర రాష్ట్రాల మద్యం, నకిలీ మద్యం రాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం ఆదేశించారు.ఈ 6 నెలల్లో బెల్ట్ షాపుల మీద 8,842 కేసులు బుక్ చేశామని.. 26 వేల లీటర్లు సీజ్ చేశామని అధికారులు చెప్పగా.. బెల్ట్ షాపుల విషయంలో ఉపేక్షించవద్దని.. వారికి మద్యం అమ్మిన షాపుల పైనా చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. మద్యం అక్రమ తయారీని అరికట్టేందుకు, బెల్ట్ షాపులు నియంత్రణకు, మద్యం వల్ల కలిగే అనర్థాలను వివరించేందుకు నవోదయం 2.0 పేరుతో జనవరి నుంచి ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి చర్యల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.




# రెవెన్యూ అధికారి పోస్టులకు పోటెత్తిన దరఖాస్తులు

**హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 31:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ అధికారులను మళ్లీ నియామించేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా గ్రామస్థాయి అధికారుల (వీఎల్‌వో) పోస్టులకు ఇప్పటికే ప్రకటన జారీ చేసింది. అయితే ఈ పోస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 11 వేల దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటితోపాటు సర్వేయర్ల పోస్టులకు 2,625 దరఖాస్తులు దాఖలైనట్లు తెలుస్తుంది. గ్రామ రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే కార్యచరణ రూపొందించింది.తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 10,911 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. వాటిల్లో ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించనుంది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక వీఎల్‌వోను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. వీటి భర్తీలో భాగంగా గతంలో వీఆర్వో, వీఆర్ఏలుగా పనిచేసిన వారి నుంచి ఉన్నతాధికారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానించారు. గత శనివారంతో గడువు ముగిసింది. మరోవైపు 1000 మంది సర్వేయర్ల నియామకానికీ అర్హుల నుంచి దరఖాస్తులు కోరగా%ొ% ఈ పోస్టులకు కూడా భారీగానే దరఖాస్తు అందాయి. ఈ రెండు పోస్టులకు డిగ్రీ, ఇంటర్‌తోపాటు ఇతర విద్యార్హతలు ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో వీఎల్‌వో, సర్వేయర్ పోస్టులకు అర్హులను గుర్తించి ప్రభుత్వానికి నివేదికను పంపాలని రెవెన్యూ శాఖ నిర్ణయించినట్లు సమాచారం.కాగా బీఆర్ఎస్ పాలనలో గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. వీఆర్వోలను జూనియర్ అసిస్టెంట్లుగా, వీఆర్ఏలను జూనియర్ అసిస్టెంట్ నుంచి అటెండర్ వరకు వివిధ పోస్టుల్లో సర్దుబాటు చేసింది. అయితే ఈ ప్రక్రియలో తమ సీనియారిటీని పట్టించుకోలేదని కొందరు అసంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తగా నియమించనున్న వీఎల్‌వో పోస్టులకు.. అందిన దరఖాస్తుల్లో సుదీర్ఘ అనుభవమున్న వారికి తొలి ప్రాధాన్యం ఇచ్చి వీఎల్‌వోలుగా నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.




# ఏపీ సీఎం చంద్రబాబుకు
# ధన్యవాదాలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ ఎమ్మెల్యే, ఎంపీల తిరుమల శ్రీవారి దర్శనాల విషయంలో ఊరట కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు సీఎం చంద్రబాబు. వారానికి 4 సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించారు. వారానికి 2 బ్రేక్ దర్శనాలు.. మరో రెండు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అనుమితించనున్నారు. ఈ మేరకు టీటీడీకి సమాచారం ఇచ్చింది రాష్ట్ర ప్రభుత్వం.తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తిరుమల శ్రీవారి దర్శనాల విషయంలో ఊరట కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించిన లేఖలు అనుమతించారు. ఈ నిర్ణయంపై తెలంగాణ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గత కొంత కాలంగా తిరుమల కొండపై శ్రీవారి దర్శనాల్లో తమకు ప్రాధాన్యం దక్కడం లేదని.. తెలంగాణకు చెందిన ప్రజా ప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసుల లేఖలను అనుమతిస్తూ తీసుకున్న నిర్ణయం తీసుకున్నారు. వారానికి 4 లేఖలను అనుమతించాలని చెప్పినట్లు తెలిపారు. వారానికి 2 బ్రేక్ దర్శనాలు.. మరో రెండు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించిన లేఖలు అనుమతించారు. ఈ నిర్ణయంపై తెలంగాణ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయంపై.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ సోషల్ మీడియా ఎక్స్ ద్వారా ట్వీట్ చేశారు. ఈ మేరకు పోస్టుతో పాటు వాళ్లిద్దరు పరస్పరం రాసుకున్న లేఖలను కూడా రేవంత్ రెడ్డి షేర్ చేశారు. ఈ పోస్టుతో పాటు చంద్రబాబుకు రేవంత్ రెడ్డి రాసిన లేఖను.. దానికి స్పందిస్తూ చంద్రబాబు రాసిన లేఖను రేవంత్ రెడ్డి పంచుకున్నారు.శ్రీవారి దర్శనంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించినందుకు తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంతోషం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఈ అంశంపై ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కృషి చేశామని, ఇది ఫలించిందన్నారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్రజాప్రతినిధుల సిఫార్సును అంగీకరించడం కొత్త సంవత్సర కానుకగా మంత్రి కొండా సురేఖ అభివర్ణించారు. తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. మరోవైపు ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్వాగతించారు. ఏపీ ప్రజా ప్రతినిధులతో సమానంగా తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖలు అనుమతించాలని కోరారు. తిరుమలలో తానేం తప్పుగా మాట్లాడలేదన్నారు మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్. తెలంగాణ భక్తుల మనోభావాలను మాత్రమే వ్యక్త పరిచానని చెప్పారు.





# మోసాలపట్ల అప్రమత్తంగా ఉండండి



న్యూఇయర్ విషేస్‌ని తమ ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. న్యూ ఇయర్ కోసం ఎదురుచూస్తున్న సైబర్ నేరగాళ్లు పాపులిస్ట్ ఆఫర్‌ల ద్వారా ప్రజలను తమ బాధితులుగా మార్చుకుంటారు. అందుకు అలాంటి బహుమతి కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ బృందాలు సూచిస్తున్నాయి.ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా మొదలయ్యాయి%ొ% ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. సోషల్ మీడియా యుగంలో ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ ద్వారానే ఒకరికొకరు అభినందనలు పంపుకుంటారు. ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. న్యూఇయర్ విషేస్‌ని తమ ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. న్యూ ఇయర్ కోసం ఎదురుచూస్తున్న సైబర్ నేరగాళ్లు పాపులిస్ట్ ఆఫర్‌ల ద్వారా ప్రజలను తమ బాధితులుగా మార్చుకుంటారు. అందుకు అలాంటి బహుమతి కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ బృందాలు సూచిస్తున్నాయి.న్యూ ఇయర్‌లో మీకు తెలియని నంబర్ నుండి ఫోన్ కాల్ వచ్చి గిఫ్ట్, లేదా ఆఫర్లు ప్రకటిస్తే మీరు జాగ్రత్తగా ఉండాలి. ఇది మోసపూరిత కాల్ కావచ్చు. అటువంటి కాలర్‌తో మీ బ్యాంకింగ్ సంబంధిత సమాచారాన్ని ఏదీ షేర్ చేయవద్దు. వారు మిమ్మల్ని ఏదైనా యాప్‌లను డౌన్‌లోడ్ చేయమని అడిగితే చాలా జాగ్రత్తగా ఉండండి. అలా చేయడం ప్రమాదకరం.సైబర్ నేరగాళ్లు నూతన సంవత్సరంలో గ్రిటింగ్స్ ద్వారా ప్రజలను తమ బాధితులుగా మార్చుకోవచ్చు. మీరు %ఔష్ట్రఘ్‌రాూజూజూ% లేదా ఏదైనా ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లో మీకేదైన మెసేజ్‌కి సంబంధించిన లింక్ లేదా మరేదైనా ఇ-కార్డ్‌ని స్వీకరిస్తే, దానిపై క్లిక్ చేయకండి. దీని వల్ల మీ మొబైల్ హ్యాక్ అయ్యే అవకాశం ఉంది. సైబర్ దుండగులు మీ వ్యక్తిగత సమాచారాన్ని యాక్సెస్ చేయగలరు. వారు మీ బ్యాంక్ బ్యాలెన్స్‌ని నిమిషాల్లో ఖాళీ చేయవచ్చు.

# సీఐ, ఎస్ఐ, కానిస్టేబుళ్ల అవతారం ఎత్తి కోట్లు డిమాండ్




సీఐ, ఎస్ఐ, కానిస్టేబుళ్ల అవతారం ఎత్తి కోట్లు డిమాండ్ చేశారు. చివరకు అసలు పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యారు. 9 మంది నకిలీ పోలీసుల ముఠాలో ఇద్దరు మహిళలు కూడా ఉండటం విశేషం. వీరంతా హైదరాబాద్‌లో సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టులుగా నటిస్తూ సైడ్ బిజినెస్‌గా నకిలీ పోలీసుల అవతారమెత్తి బెదిరింపులకు దిగి ఒంగోలు పోలీసుల చేతికి చిక్కారు.ఒంగోలులో శ్యామ్ అనే యువకుడు బ్యూటీపార్లర్ కోసం ఓ వ్యక్తి నుంచి 10 లక్షలు అప్పు తీసుకున్నాడు. పదినెలలు దాటినా అప్పు తిరిగి చెల్లించకపోవడంతో బాధితుడు శ్యామ్‌ను నిలదీశాడు. అయితే అప్పు తిరిగి చెల్లించేందుకు ఇష్టపడని శ్యామ్ హైదరాబాద్‌లో సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా పనిచేస్తున్న వందన అనే మహిళను సంప్రదించాడు. ఒంగోలులో ఓ వ్యక్తి దగ్గర డబ్బులు బాగా ఉన్నాయని, అతడిని పోలీసుల పేరుతో బెదిరిస్తే కోట్లు వస్తాయని నమ్మబలికాడు. దీంతో డబ్బుల కోసం ఆశపడిన సినిమా ఆర్టిస్టు వందన తన తోటి సినీ అర్టిస్టులు మరో ఏడుగురితో కలిసి ఒంగోలుకు వచ్చింది. వచ్చే సమయంలో హైదరాబాద్ కృష్ణానగర్‌లో పోలీసు యూనిఫాంలను అద్దెకు తెచ్చింది. ఒకరికి సీఐ, మరొకరికి ఎస్ఐ, మరో ఐదుగురికి కానిస్టేబుళ్ళ డ్రస్సులు వేసింది. ఇక పక్కాగా ప్లాన్ అమలు చేసేందుకు సిద్ధమయ్యారు.

# యధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 31 :** గ్రామాల్లో యధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా సాగుతుంది. నిజామాబాద్ జిల్లా నుండి బాసర మీదుగా అక్రమంగా పరిమితికి మించి ఇసుక మాఫియా ఇసుకను రవాణా చేస్తున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఇసుక- మొరం అక్రమంగా తరలిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన అవేమి తమకు పట్టనట్లుగా ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. క్షేత్ర స్థాయిలో ఇసుక మాఫియా ఆగడాలు మితిమీరుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ తమ జేబులు ఇసుకాసురులు నింపుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా పట్టపగలే ఇసుక- మోరం మాఫియా రెచ్చిపోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొరం ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# పూర్వ వైభవం దిశగా చేర్యాల పెయింటింగ్

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 31:** పూర్వ వైభవం దిశగా చేర్యాల పెయింటింగ్ కళ ముందుకు వెళుతుంది. ప్రస్తుత ఆధునిక యుగంలో ఎన్నో కళలు అంతరించి పోతున్నాయి. ఇందులో పెయింటింగ్ సైతం ఉంది. అయితే అంతరించి పోతున్న చేర్యాల పెయింటింగ్ కళ ప్రస్తుతం ప్రాచుర్యం పొందడంతో పూర్వ వైభవం సాధిస్తుంది. దాదాపు 400 సంవత్సరాల నుంచి ప్రాచీన కళ వెలుగులోకి వచ్చింది. చేర్యాల పెయింటింగ్ కళ సాంప్రదాయకళ, భారత ప్రభుత్వ హస్తకళ విభాగం ద్వారా గుర్తించబడింది. దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం చేర్యాల పెయింటింగ్ కళను నేర్చుకోవడానికి విద్యార్థులు ఆసక్తికరపరుస్తున్నారు. చేర్యాల పెయింటింగ్ కళ తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా చేర్యాల గ్రామానికి చెందినదిగా చెప్తారు. సాంప్రదాయకళలో అద్భుత నైపుణ్యం కలిగి డి. చంద్రయ్య కుమారుడైన ధనాలకోట నాగేశ్వర్ జాతీయ అవార్డు అందుకోవడంతో అధికంగా ప్రాచుర్యం పొందింది. కళా రూపంలో చిన్నతనం నుండి మునిగిపోయి అద్భుత నైపుణ్యాలను కనబరుస్తూ దేశ విదేశాలలో ఎందరికో కళను అందిస్తున్నారు. 2003లో రాష్ట్ర అవార్డును, 2004లో తెలుగు యూనివర్సిటీ అవార్డును, కళామణి అవార్డు అనేక అవార్డులు అందుకున్నారు. శిల్పారామం, సాలార్జంగ్ మ్యూజియం, హైదరాబాద్- చెన్నై -దేశ రాజధాని ఢిల్లీలో చేర్యాల పెయింటింగ్స్ చిత్రాలు ప్రముఖ స్థలంలో కనిపించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. స్పిక్ మేసి వంటి సంస్థలలో చేర్యాల పెయింటింగ్ లో తన నైపుణ్యాన్ని పంచుకుంటూ దేశమంతట ఎన్నో వీర్కు షాపులు నిర్వహిస్తున్నారు. పెయింటింగ్స్ ఓవెన్ పురాణాలు- జానపద కథలు నుండి ఆకర్షణీయమైన కథలను ప్రదర్శిస్తాయి. అదేవిధంగా వాటిని వర్ణిస్తాయి. ఒక కథకుడు చిత్రాన్ని ఇచ్చే కథలను వివరిస్తాయి. చేర్యాల పెయింటింగ్ కళ అందరిని మంత్రముగ్ధులను చేస్తుంది. స్కూల్ పెయింటింగ్ విభాగంలో 2007లో భౌగోళిక సూచిక (జి)ట్యాగ్ ద్వారా దానిని ప్రత్యేక మూలం మరియు సాంస్కృతిక ప్రత్యేకతని గుర్తిస్తూ అర్హత పొందింది. గత వారం రోజుల నుండి మండల కేంద్రమైన ముధోల్ లోని రవీంద్ర ఉన్నత పాఠశాల, బాసరలోని ట్రిపుల్ ఐటీ తోపాటు బైంసాలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు పెయింటింగ్ లో చక్కని నైపుణ్యాన్ని నేర్పిస్తున్నారు. అంతరించిపోతున్న చేర్యాల పెయింటింగ్స్ కళా నైపుణ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం ద్వారా రాబోయే తరాలకు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఉండే చేర్యాల పెయింటింగ్ ను సజీవంగా ఉంచేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు.



# సీఎం కప్‌లో బంగారు పతకం సాధించిన రాథోడ్ కృష్ణ

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 31:** సీఎం కప్ రాష్ట్ర స్థాయి వుషూ పోటీల్లో బాసర శ్రీ నాగభూషణ విద్యాలయానికి చెందిన రాథోడ్ కృష్ణ తన ప్రతిభతో బంగారు పతకం సాధించి పాఠశాల గర్వకారణంగా నిలిచాడు. ఈ నెల 27 నుంచి 29 వరకు హైదరాబాద్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో రాథోడ్ కృష్ణ తన నైపుణ్యాన్ని చూపించాడు. తానూర్ మండలంలోని మారుమూల గ్రామం హిప్పెల్లి తాండకు చెందిన రాథోడ్ కృష్ణ బాసర శ్రీ నాగభూషణ పాఠశాలలో చదువుకుంటున్నాడు. పోటీల్లో అతని విజయంతో పాటు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అతనిని నగదు బహుమతితో సత్కరించింది.గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ జారికొటే బాబురావు విద్యార్థి గ్రామానికి వెళ్లి అతనిని మరియు అతని తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతానికి చెందిన కృష్ణ క్రీడల్లో ఈ స్థాయిలో రాణించడం అభినందనీయం. ఇది మా పాఠశాలకే గర్వకారణం. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించే అవకాశాలు కల్పిస్తున్నాం" అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ సాయి కృష్ణ, శిక్షకులు జ్ఞాన తేజ, వార్డెన్ నవీన్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన మల్లన్నపేట జాతర

**గొల్లపెల్లి (మన వెలుగు) డిసెంబర్ 31 :** గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పరంగా కావాల్సిన భద్రతాప రమైన ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా జాతర జరుగుటకు సహకరించినందుకు మల్లన్న పేట జాతర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ను జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో మర్యాద పూర్వకము గా కలిసి శాలువతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... డిసెంబర్ 6 తేదీ నుండి డిసెంబర్ 29వ తేదీ వరకు జరిగిన జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే దర్శనం చేసుకోవడం జరిగిందని, ఈ యొక్క జాతర ప్రశాంత వాతావరణంలో జరుగుటకు సహకరించిన ప్రజలకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.జాతరకు సంబంధించి ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి , ఎస్.ఐ సతీష్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ఇతర పోలీస్ అధికారులు,ఎస్.ఐ లు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే జాతరను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు. ఇదే విధంగా రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ ప్రశాంత వాతావరణంలో పండగల ను నిర్వహించడానికి పోలీస్ శాఖ తరపున కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్.ఐ లు సతీష్, ఉమ సాగర్, శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్, ఆలయ ఈవో విక్రమ్, ట్రస్ట్ సభ్యులు శాంతయ్య, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# షాట్ సర్క్యూట్ తో మరణించిన కుటుంబానికి అండగా ఉంటాము

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 31:** కుభీర్ మండలంలోని చోండి గ్రామానికి చెందిన వకీల్ శోభబాయి అనే మహిళ ఇంటి వద్ద పనిచేస్తుండగా షాట్ సర్క్యూట్ కు గురై మరణించడం జరిగింది.ఈ విషయం గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు- మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఛైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ చోండి గ్రామాంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియ జేశారు. బాధిత కుటుంబానికి తన వంతుగా సహాయం చేయాలనే ఉద్యేశ్యంతో మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ద్వారా వారి కొడుకు వకీల్ గజ్జరాంకి 10,000 రూపాయల ఆర్థిక సహాయం చెక్ రూపంలో గ్రామస్థుల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో కిషన్ పటేల్, శేషారావు, తిరుపతి, సదాశివ్ పటేల్, సుభాష్ పటేల్, గజేందర్, రవి, సాయినాథ్, క్రాంతి, రాజలింగు, హనుమాన్లు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర వేడుకలు శ్రుతిమించొద్దు

**కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 31 :** నూతన సంవత్సర వేడుకలలో భాగంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో నర్సాపూర్ చౌరస్తా వద్ద నూతన సంవత్సర వేడుకలు సజావుగా జరుపుకోవడంపై అవగాహనా కార్యక్రమం మంగళవారం బ్రైట్ ఫ్యూచర్ ఎన్జీవో సహకారంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ జోన్ అడిషనల్ డీసీపీ పి. సత్యనారాయణ,ఏసీపీ జి. హనుమంతా రావు హాజరై ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏడీసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను సురక్షితంగా, సక్రమంగా నిర్వహించేందుకు సైబరాబాద్ పోలీసులు కఠిన నిబంధనలను చేపట్టారని తెలిపారు. ముక్యంగా నగర వ్యాప్తంగా రాత్రి 8 నుంచి బుధవారం ఉదయం 7 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడినా,సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానిత ప్రాంతాలలో తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు.ఇక, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని, ప్రధాన మార్గాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తారని, ఎవరైనా డ్రంక్ డ్రైవ్‌లో దొరికితే వదిలిపెట్టేది లేదన్నారు. కొందరు వ్యక్తుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాల ద్వారా అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, ఈ క్రమంలో బాలానగర్ పరదిలో మంగళవారం రాత్రి ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.అనంతరం ఎసిపి హనుమంతా రావు నిర్వాహకులకు ముఖ్య సూచనలు చేశారు.. ఈవెంట్ వేదికల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అన్నారు. అదనంగా, శబ్ద కాలుష్య నిబంధనలకు అనుగుణంగా రాత్రి 10 గంటల తర్వాత బహిరంగ లౌడ్ స్పీకర్లను తప్పనిసరిగా ఆఫ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఐ నాగి రెడ్డి, ఎస్ఐలు హాజీ మియా, సరితా రెడ్డి, బ్రైట్ ఫ్యూచర్ ఎన్జీవో ప్రతినిధులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.




# క్షీణిస్తున్న శంకర్ ఆరోగ్యం పరిస్థితి

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 31:** కుబీర్ మండల కేంద్రంలో నిన్నటి నుంచి మంగళవారం వరకు 40 గంటల నిరాహార దీక్ష చేస్తున్న కొత్తూరు శంకర్ నిరాహార దీక్షలో భాగంగా ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడం జరుగుతున్నది అతనికి ఎనర్జీ తగ్గిపోవడం వల్ల గ్లూకోస్ పెట్టడం జరిగింది ఇలాగే ధర్నాకోన సాగితే ఆరోగ్య పరిస్థితి పూర్తిగా దెబ్బతిని ప్రాణాలు మీదకు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం ఎంబడే స్పందించి మార్కెట్ కమిటీ చైర్మన్ పై స్పష్టమైన హామీ ఇవ్వాలని అక్కడ ఉన్నటువంటి దళిత నాయకులు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగానే కుబీర్ మాజీ సర్పంచ్ గోరేఖర్ బాబు కుప్టి వర్ని సర్పంచ్ గాడే కర్ రమేష్ టిఆర్ఎస్ ఎస్సి సెల్ కుబీర్ మండల అధ్యక్షుడు నాగేష్ బిజెపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు నందు ఎమ్మార్పీఎస్ నాయకులు కాశీనాథ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జీవన్ తదితర కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొని వెంబడి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి గురించి స్పష్టత ఇవ్వకపోతే రేపటి రోజు రాస్తారోకోలు ధర్నాలు చేసి స్థానిక ఎన్నికలలో బుద్ధి చెప్తామని ప్రకటించడం జరిగింది



# మైనర్ బాలికల పై అత్యాచారం కేసులలో 20 సంవత్సరాల జైలు

**- ముగ్గురు బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలు పరిహారం**

**- ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్ట్ ద్వారా నిందితుడికి జైలు శిక్ష**

**గొల్లపెల్లి (మన వెలుగు) డిసెంబర్ 31 :** గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన ముగ్గురు మైనర్ బాలికల పై నిందితుడు శివరాత్రి ముత్తయ్య అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై నరేష్ కేసు నమోదు చేయగా డిఎస్పి లు వెంకటస్వామి,రఘు చంధర్ గారు కేసును విచారించడం జరిగింది. జిల్లా ఎస్పి గారి ఆదేశాలమేరకు విచారణను వేగవంతం చేసిన పోలీసులు ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్ట్ కి ఆధారాలు సమర్పించ గా పిపి గారు కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన గౌరవ న్యాయమూర్తి శ్రీమతి నీలిమ మంగళవారం నిందితుని పై నేరం రుజువు కాగా నిందితుడికి ఒక్కొక్క కేసుకు 20 సంవత్సరాల చొప్పున మొత్తం 60 సంవత్సరములు కఠిన కారాగార జైలు శిక్ష కారగార శిక్ష మరియు 1000/- జరిమాన, బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ గా రామకృష్ణ రావు,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా డీఎస్పీలు రఘు చంధర్ , వెంకటస్వామి ,ఎస్.ఐలు సతీష్, నరేష్, కోర్ట్ కానిస్టేబుల్స్ శ్రీధర్, లైజనింగ్ కానిస్టేబుల్స్ కిరణ్ లు నిందితునికి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.